నేటి దినపత్రిక
సూర్య
17వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
సోమవారం 19, ఫిబ్రవరి 2024 పేజీలు - 8

# బీఆర్ఎస్ కార్యకర్తను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్



హాలియా, మేజర్న్యూస్ : హాలియా పట్టణం, 11వ వార్డు, పెద్దవురా మండలం, చింతపల్లి తాండ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త జటావత్ చందు గత కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో గాయపడడం వలన వారి నివాసానికి వెళ్లి పరామర్శించి, మనోధైర్యం కల్పించిన నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జాటావత్ రవి నాయక్, కుంటిగొర్ల రవి, జానపాటి యల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసిన నేరుడుచర్ల మున్సిపల్ పాలకవర్గం



నేరుడుచర్ల మేజర్ న్యూస్ః మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి హైదరాబాదులో పాలకవర్గం కలిసి వినతిపత్రం అందజేశారు. ఆయనన స్పందిస్తూ మున్సిపాలిటీ సర్వతోముఖాభివృద్ధికి, పట్టణ పరిధిలో అన్ని రంగాలలో మౌలిక సదుపాయాలకు కావలసిన నిధులను మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, వైస్ చైర్మన్ అలక సరిత సైదిరెడ్డి, కౌన్సిలర్లు కొణతం చిన్నవెంకట్రెడ్డి, తదితరులున్నారు.

# నేడే వెల్లంకికి వస్తున్న గవర్నర్ తమిలి సై

భువనగిరి మేజర్న్యూస్ఃరామన్నపేట మండల పరిదిలోని వెల్లంకి గ్రామానికి రాష్ట్ర గవర్నర్ తమిలిసై జౌందర రాజన్ వస్తున్న జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జండగే తెల్పారు.వెల్లంకి గ్రామములో డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య గ్రంధాలయ భవనంను ప్రారంబిస్తారని తెల్పారు.ఉదయం 11.30నిమిషాలకు హైద్రాబాద్ నుండి బయలు దేరి 1.00కు వెల్లంకి గ్రామానికి చేరుకుంటారని,అనంతరం 2 గంటలకు తిరిగి హైద్రాబాద్కు బయలు దేరుతారని తెల్పారు.

# అత్యంత వైభవోపేతంగా శ్రీ మార్కండేశ్వర స్వామికి శతకటాభిషేకం

## శతఘటాభిషేకంలో పాల్గొన్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి









భూదాన్పోచంపల్లి, మేజర్న్యూస్ : భూదాన్పోచంపల్లి పురపాలక కేంద్రంలోని శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయ 47వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం దేవాలయ చైర్మన్ బడుగు చండికేశ్వర్ ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో శ్రీ మార్కండేశ్వర స్వామికి శతఘటాభిషేకం కార్యక్రమాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళా భక్తులు స్థానిక టూరిజం పార్కు నుండి బిందెలతో గంగా జలాన్ని డబ్బు వాయిద్యాలతో ఊరేగింపుగా తీసుకువచ్చి శ్రీ మార్కండేశ్వర స్వామికి అభిషేకం చేశారు. స్వామివారి శతఘటాభిషేకానికి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై పాల్గొని స్వామివారికి అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు సామ మధుసూదన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేశం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు మద్రి నర్సింహారెడ్డి, మాజీ టై అండ్ డై అధ్యక్షుడు తడక రమేష్, మున్సిపల్ కౌన్సిలర్ భోగ భానుమతి విష్ణు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భారత లవ కుమార్, బండారు ప్రకాశ్ రెడ్డి, మెరుగు శశికళ, సూరపల్లి రమేష్, భారత వాసుదేవ్, దేవాలయ ఉపాధ్యక్షులు భోగచంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి రుద్ర బాలరాజు, కోశాధికారి మంగళపల్లి రాజా రమేష్, ధర్మకర్తలు మంగళపల్లి రమేష్, భారత బాలరత్నం, పాలాది యాదగిరి, సీత కృష్ణ, భువనగిరి యాదగిరి, భోగ సిద్ధిరాములు, గోలి యాదగిరి, బాల నరసింహ, కర్నాటి భార్గవి, రాజ్యలక్ష్మి, భోగ స్వామి, రాము, నాయకులు వివిధ భజన మండలి సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పాత గుట్టలో అధ్యయనోత్సవాలు పరిసమాప్తి







యాదగిరిగుట్ట, మేజర్న్యూస్ : యాదగిరిగుట్టలక్ష్మీ నరసింహ స్వామి అను బంధ అలయమైన పాత గుట్ట లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో 4 రోజుల పాటు వైభవంగా కొనసాగిన అధ్యయనోత్సవాలు 15వతేదిన ప్రారంభమైన అధ్యయనోత్సవాలు నేటి18 వతేది వరకు కొనసాగినవి.. 4వ రోజు అధ్యయనోత్సవాల్లో భాగంగా ఉదయం స్వామి అధ్యయనోత్స వములలో భాగంగా ఆదివారం ఉదయం రామానుజ నూత్తందారి చాత్మర... అనుసంధానం గావింపబడి అధ్యయనోత్సవములకు పరిసమాప్తి పలికారు. అర్చకులు, ఆలయంలో నిత్య ఆరాధన అనంతరం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి ఆల్వార్ల ముందు ప్రబంధ పారా యణాలు, పారాయణీకులచే దివ్య ప్రబంధనాలు చేస్తూ స్వామివారి ఉత్సవ మూర్తులను ఆలయ తిరు వీధుల్లో ఊరేగించారు. అంతకుముందు ఆలయంలో తిరుమంజన, నవ కలశస్థపన, ఆలయ ప్రధాన అర్చకులచే వైభవంగా నిర్వహించారు. వేద మంత్రాలు,మంగళ వాయిద్యాల నడుమ స్వామి వారికి 4వ రోజు అధ్యయనోత్సవాలు కనుల విందుగా నిర్వహించారు. నేటి నుంచి 25వ తేదీ వరకు పాత గుట్ట లక్ష్మీ నరసింహస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవములు నిర్వహణ ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రామకృష్ణారావు, చైర్మన్ నరసింహమూర్తి, ఆలయ సిబ్బంది భక్తులు, స్థానికులు, పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులకు టాలెంట్ టెస్ట్

చిట్యాల, మేజర్న్యూస్ : ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు ఆదివారం చిట్యాల పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టాలెంట్ టెస్ట్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యుటిఎఫ్ జిల్లా మాజీ కార్యదర్శి కుడాల గోవర్ధన్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్లు హాజరై పరీక్ష ప్రశ్నా పత్రాలను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షల భయాన్ని పోగొట్టడానికి, వారి ప్రతిభను మెరుగుపరచడానికి టాలెంట్ టెస్టులు ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు జిట్టా సురేష్, మాజీ మండల కార్యదర్శి వడ్డగానీ మహేష్, మధు, మేడిరాజు, శ్యాం, గిరి, ప్రసాద్, సురేష్, శ్రీను పాల్గొన్నారు.



సూర్య



# అభినందించిన హాలియా ఎస్ఐ సతీష్ రెడ్డి



హాలియా, మేజర్‌న్యూస్ : ఈనెల 17వ తేదీ తిరుమలగిరి మండలం రంగుండ్ల గ్రామానికి చెందిన బొడ్డు గీత హాలియా వచ్చిన సమయంలో రోడ్డుపైన తన డబ్బులు 33000/-రూ.“ పడిపోగా అవి దొరికిన రేపాల అశోక్ పోలీస్ స్టేషన్ కు వచ్చి అప్ప చెప్పగా వాటిని తిరిగి బొడ్డు గీతకి ఇవ్వడం జరిగింది. దొరికికిన డబ్బులు తిరిగి అప్పచెపిన అశోక్‌ను అభినందించిన హాలియా పోలీస్ స్టేషన్ శ్రావణ్ కుమార్, ఎస్.ఐ.సతీష్ రెడ్డి మానవత్వం నిజాయితీ ఉన్న టీచర్ని ప్రజలు అభినందించారు.

## మాలమహానాడు ఆధ్వర్యంలో

# భాగ్యారెడ్డివర్మ వర్ధంతి వేడుకలు



దేవరకొండ, మేజర్‌న్యూస్ ః పట్టణంలో ఆదివారం స్థానిక అంబేద్కర్ గ్రంథాలయంలో దళిత ఉద్యమ తొలిపొద్దు భాగ్యరెడ్డి వర్మ వర్ధంతి సందర్భంగా దేవరకొండ నియోజకవర్గం మాల మహానాడు ఆధ్వర్యంలో భాగ్యరెడ్డివర్మ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. తదనంతరం మాట్లాడుతూ భాగ్యారెడ్డివర్మ విద్యకు అధిక ప్రాధాన్యతనిచ్చి హైదరాబాదు నగరంలో 26 పాఠశాలలు ఏర్పాటుచేసి తన సొంత డబ్బులతో దళిత విద్యావ్యాప్తి కోసం ఆయన ఎనలేని కృషి చేశారన్నారు. భాగ్యరెడ్డివర్మ చేస్తున్నటువంటి కృషిని గుర్తించిని ఆనాటి నిజాం ప్రభుత్వం ఆ పాఠశాలలను ప్రభుత్వమే నడిపంఇచే విధంగా అప్పుడున్న ఉర్ధూ మీడియం కాకుండా పాఠశాలలను తెలుగు మీడియంలోనే బోధన కొనసాగించాలని డిమాండ్ చేసి సాధించాడు. అంతేకాకుండా దళిత స్త్రీలను పట్టిపీడిస్తున్న జోగిని. దేవదాసి. మాతంగి లాంటి వ్యవస్థలను నిర్మూలించడమే లక్ష్యంగా మురళి నివారణ మండలి అనే వ్యవస్థను స్థాపించాడు. ఆయన పోరాట ఫలితంగా జోగిని వ్యవస్థను హైదరాబాద్ రాజ్యంలో రద్దు చేశారు. అంతేకాకుండా డొమస్టిక్ వ ర్కర్స్ యూనియన్ భాగ్యారెడ్డివర్మ స్థాపించారన్నారు. ఆయన పోరాటం వలన నిజాం రాజ్యంలో వెట్టిచాకిరి నిర్మూలన చట్టం వచ్చింది. ఈ కార్యక్రమంలో నూనె విష్ణు మాల మహానాడు డివిజన్ అధ్యక్షులు ఏకుల సురేష్, మాల మహానాడు నియోజకవర్గ అధ్యక్షులు బోయిని చంద్రమౌళి, డివిజన్ ప్రధాన కార్యదర్శి మేడ సైదులు, విద్యార్థి రాజకీయ ప్టా నల్లగొండ జిల్లా ఇంఛార్జీ నూనె సురేష్, మాలమహానాడు పీఎపల్లి మండల అధ్యక్షులు రెడ్డిమల్ల రవి, చెన్నయ్య, వర్మ భాస్కర్, సైదులు, మల్లికార్జున్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీల మనోభావాలను గౌరవించిన ప్రభుత్వం

మోత్కూర్ మేజర్ న్యూస్ః ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దశాబ్ద కాలం గడిచిన గత ప్రభుత్వం చేపట్టలేని కులగణన సర్వేను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని శాసన సభలో ఆమోదం తెలపడం పట్ల బీసీల మనోభావాలను గౌరవించిందని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కులగణన వలన సామాజికంగా, ఆర్థికంగా వెనకబడిన బీసీ వర్గాలకు న్యాయం జరుగుతుందని, బీసీ కులగణనతో రాజ్యాంగంలోని ఆర్టికల్ 15,16 ప్రకారం విద్య, ఉద్యోగాల్లో బీసీలకు కల్పించబడిన రిజర్వేషన్లు మరింత పెరిగే అవకాశం ఉందని తెలిపారు.

# కిశోర బాలికల హక్కుల పై అవగాహన కార్యక్రమం






దేవరకొండ, మేజర్‌న్యూస్ ః దేవరకొండలోని సెంటర్ ఫర్ సాలిడారిటి వారి ఆధ్వర్యంలో మహిళా యాక్టివిస్ట్ సుమలత ముఖ్య అతిథిగా హాజరై కిశోల బాలికల హక్కుల పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. హక్కులపై అవగాహన కల్పిస్తూ చదువు, బాల్య వివాహాలు, ఆరోగ్యం, అమ్మాయిలపై జరుగుతున్న వివక్షత, లైంగిక హింస నుండి ఉండవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ ప్రోంగ్రాంకు దేవరకొండ మండలంలోని కమలాపూర్, ముదిగొండ, కొర్ర తండా, బ్రిడ్జి తండా, బొడ్బుపల్లి గ్రామాల నుండి కిశోర బాలికలు, సిబ్బంది రామ, భవాని, చంద్రకళ, సుజాత, మీనా కుమారి తదితరులు పాల్గొన్నారు.

# పునఃప్రతిష్టలో ప్రజలంతా భాగస్వాములు కావాలి

## గడపగడపకు హనుమాన్ చాలీసా



కోదాడ టౌన్, మేజర్‌న్యూస్ : కోదండరామాలయం పునఃప్రతిష్టలో ప్రజలంతా భాగస్వాములు కావాలని ఆలయ ధర్మకర్తల కుటుంబ సభ్యురాలు నాగుబండి నళిని కోరారు. నాగుబండి నళిని ఆధ్వర్యంలో నయానగర్‌లో సీతారామచంద్రమూర్తుల ఊరేగింపు నిర్వహించారు. మహిళలు కోలాటం ఆడుతూ జై శ్రీరామ్ నినాదాలతో ఊరేగింపు చేశారు. చందర్ రావు, ఈదుల కృష్ణయ్య, అన్నపూర్ణ, సౌమ్య, సుభద్ర, లక్ష్మి, సంధ్య, అనంతమ్మ, భక్తులు పాల్గొన్నారు.

# ఐజేయూ జిల్లా సమావేశాన్ని విజయవంతం చేయాలి

కోదాడ, మేజర్ న్యూస్ : ఈ నెల 20న తుంగతుర్తిలో జరిగే ఐజేయూ జిల్లా సమావేశాన్ని విజయవంతం చేయాలని ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గింజల అప్పిరెడ్డి, శంకరమంచి రవీంద్రశర్మ, జర్నలిస్టులపై దాడుల నిరోధక కమిటీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బాదె రాము, కోదాటి విక్రమ్‌రావులు ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తమ యూనియన్ శక్తివంచన లేకుండా కృషి చేస్తుందన్నారు. సమావేశానికి జిల్లాలోని విలేకరులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. సమావేశాలకు మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డితో పాటు యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ, జాతీయ కార్యవర్గ సభ్యులు కొణిజేటి సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాసరావు, కోలా నాగేశ్వరరావు, బంటు కృష్ణలు హాజరవుతారన్నారు.

# మెదడిస్ట్ చర్చి దాడి బాధితుల కోసం ప్రార్థనలు

## యునైటెడ్ పాస్టర్స్, క్రిస్టియన్ అసోసియేషన్ నాయకులు పాస్టర్ ఏసయ్య



కోదాడ, మేజర్ న్యూస్ : చేవెళ్ల నియోజకవర్గం జాన్వాడ గ్రామంలో మెథడిస్ట్ చర్చిపై జరిగిన దాడిలో గాయాలపాలై చికిత్స పొందుతున్న బాధితులు కోలుకోవాలని కోరుకుంటూ యునైటెడ్ పాస్టర్స్, క్రిస్టియన్ అసోసియేషన్ నాయకులు పాస్టర్ ఏసయ్య ఆధ్వర్యంలో నయా నగర్ బాప్టిస్ట్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దాడులను ఖండించారు. సంఘ పెద్దలు, పిల్లలు, యువకులు పాల్గొన్నారు.

# తొగర్రాయిలో సమ్మక్క - సారక్క దేవాలయాన్ని దర్శించండి

## ఆలయ పూజారి గవిని సైదమ్మ





కోదాడ, మేజర్‌న్యూస్ : మేడారం జాతరకు వెళ్లలేని భక్తులు తొగర్రాయి గ్రామంలోని సమ్మక్క - సారక్క దేవాలయాన్ని దర్శించుకొని తరలించాలని ఆలయ పూజారి గవిని సైదమ్మ విజ్ఞప్తి చేశారు. గ్రామంలోని దేవాలయంలో వన దేవతలు భక్తులు కోరిన కోర్కెలు నెరవేరుస్తున్నారని వివరించారు. తొగర్రాయి సమ్మక్క సారక్క దేవాలయంలో పలువురు భక్తులు వచ్చి వన దేవతలకు మొక్కులు చెల్లించుకుంటున్నారని తెలిపారు. దూర ప్రాంతమైన మేడారం వెళ్లలేని భక్తులు తొగర్రాయిలోని ఆలయాన్ని సందర్శించాలని పిలుపునిచ్చారు. భక్తుల కోసం అన్ని సౌకర్యాలు కల్పించినట్లు వివరించారు.

# దిగ్రాంతి కలిగిస్తున్న విద్యార్థినుల ఆత్మహత్యలు




నేరుడుచర్ల మేజర్ న్యూస్ః ఇమాంపేట ఎస్సీ గురుకుల పాఠశాలలో విద్యార్థునుల వరుస ఆత్మహత్యలు తీవ్ర దిగ్భ్రాంతిని కలిగిస్తున్నాయని ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకుడు కొమ్రరాజు వెంకట్ అన్నారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థినుల ఆత్మహత్యలకు గల కారణాలను విద్యాశాఖ అధికారులు సమగ్ర విచారణ జరిపి వారం రోజులలో నివేదిక వెల్లడించాలని లేనియెడల జిల్లా విద్యాశాఖ కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు.

# పురుగుల మందు త్రాగి ఒకరు ఆత్మహత్య



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : ఆర్థిక ఇబ్బందులతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల పరిధిలోని జానీగా నితండాలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జానీగానీ తండా గ్రామస్తుడైన రామావత్ కొట్య కుమారుడు అశోక్ గత కొంతకాలం నుంచి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని శనివారం రాత్రి సమయంలో తన తండ్రి అయిన కాట్యాతో మాట్లాడుతూ, జీవితం పై విరక్తి చెంది తన ఇంట్లో పురుగుల మందు తాగగా గమనించిన కుటుంబ సభ్యులు అశోకుని చికిత్స నిమిత్తం హైదరాబాద్ తరలిస్తుండగా చనిపోయినాడు అని మృతుడి భార్య మౌనిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సబ్ ఇన్స్పెక్టర్ రామ్మూర్తి తెలిపారు. దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించినట్లు అనంతరం మృత దేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు.

# విద్యార్థినుల ఆత్మహత్యలు పట్టించుకోరా



నేరుడుచర్ల, మేజర్‌న్యూస్ ః గత రెండు వారాలలో నలుగురు సోషల్ వెల్ఫేర్ విద్యార్థినులు చనిపోతే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోషల్ వెల్ఫేర్ హాస్టళ్లను ఎందుకు సందర్శించలేదని బీఎస్పీ హుజూర్‌నగర్ ఇంచార్జ్ రాపోలు నవీన్ కుమార్ ప్రశ్నించారు. సంక్షేమ హాస్టళ్ల మీద ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు జీలకల రామస్వామి, అమరవరపు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా బంజార సేవా సంఘం ఆధ్వర్యంలో

# ఎస్సైకి సన్మానం




నేరుడుచర్ల మేజర్ న్యూస్ః ఆల్ ఇండియా బంజార సేవా సంఘం ఆధ్వర్యంలో నూతన ఎస్సైగా వచ్చిన రవీందర్ నాయక్‌కు సంత్ సేవాలాల్ ఫోటోను బహుకరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రమావత్ నరి నాయక్, లవడియ శ్రీను నాయక్, బాలు నాయక్, మాలోతు శంకర్ నాయక్, రమావత్ కోటి, శివ నాయక్, నాగు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పీడీఎస్ బియ్యం పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు

## – డీఎస్ఓ వెంకటేశ్వర్లు

చందంపేట మేజర్‌న్యూస్ ః ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహి స్తున్న పీడీఎస్ బియ్యాన్ని దళారులు వినియోగదారుల వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసి బ్లాక్ మార్కెట్‌లో ఎక్కువ ధరకు అమ్ముకొని సొమ్ము చేసుకునే వారిపై కఠిన చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు. అదేవిధంగా వారి వాహనాలను సీజ్ చేస్తామని తెలిపారు. బ్లాక్‌లో అమ్ముకునే వారి ఆహార భద్రతా కార్డు రద్దు చేయడం జరుగుతుందన్నారు. గత వారం రోజులుగా నకిరేకల్, దామరచర్ల, దేవరకొండ ప్రాంతాల్లో సివిల్ సప్లై ఎన్ఫోర్స్మెంట్ టీంతో దాడులు నిర్వహించి అక్రమంగా నిల్వ ఉంచిన పీడీఎస్ బియ్యం నిల్వలను స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేయడం జరిగింది. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా జరుగుతుంది అనే సమాచారంతో చందంపేట మండలం గుంటిపల్లి గ్రామ శివార్లలో ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తనిఖీ చేయగా మహీంద్రా బొలెరో వాహనాన్ని టీఎస్ 07యు జి5845 వాహనంలో 25 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం గుర్తించారు. ఈ రైడింగ్ నందు దేవరకొండ, మిర్యాలగూడ, నల్గొండ, పెద్దవూర, నాంపల్లి డీటీసీఎస్‌లు (ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది) హన్మంత్, శ్రీనివాస్ గౌడ్, ఎండీ జావేద్, లింగస్వామి, ఎండి ముక్తార్, హబీబ్ పాల్గొన్నారు.

# మూఢత్వానికి పరాకాష్ట

నల్గొండ, మేజర్‌న్యూస్ ః భారతీయ జనతా పార్టీకి చెందిన భోపాల్ ఎంపీ సాధ్వీ ప్రజ్ఞాసింగ్ ఠాకూర్ మళ్లీ రెచ్చిపోయారు. అజ్ఞానాన్ని, అశాస్త్రీయతను, మూఢనమ్మకాలను, అబద్ధాలనూ ప్రచారం చేయడంలో పేరు గాంచిన ప్రజ్ఞాసింగ్ ఇప్పుడు చేతబడులపై పడ్డారు. ఇటీవల మరణించిన తమ పార్టీనేతలు అరుణ్‌జైట్లీ, సుష్మస్వరాజ్‌లు ప్రతిపక్షాలు చేసిన చేతబడుల కారణంగానే చనిపోయారని ఆమె శెలవిచ్చారు. సోమవారం భోపాల్‌లో జరిగిన జైట్లీ సంతాపసభలో ఆమె మాట్లాడుతూ "మీరు నమ్మండి.. నమ్మకపోండి.. నేను చెప్పింది నిజం.. జరిగిందదే.. ప్రతిపక్షాల చేతబడుల కారణంగానే జైట్లీ, సుష్మలు మరణించారు' అని స్పష్టం చేశారు. తాను పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో ఉండగానే ఓ సాధువు "చెడుకాలం రాబోతున్నందున జాగ్రత్తగా ఉండాలని" హెచ్చరించారనీ, అయితే తాను ఆవిషయం మరచిపోయాననీ జైట్లీ, సుష్మ మరణాల తరువాత స్వామీజీ చెప్పిన సంగతి తనకు గుర్తుకొచ్చిందనీ ప్రజ్ఞా చెప్పుకొచ్చారు. ఇలాంటి అసత్యాలను, మూఢనమ్మకాలను ప్రచారం చేయడం ప్రజ్ఞాకు కొత్తేమీ కాదు. తన ఎన్నికల ప్రచార సమయంలోనే ఆమె "మాలేగావ్ పేలుళ్ల కేసులో నన్ను అరెస్టు చేసిన ఏటీఎఫ్ చీఫ్ హేమంత్ కర్కరే నా శాపంతోనే మరణించారు" అన్నారు. ఆమె మాటలపై అప్పుడు దేశ వ్యాప్తంగా పెద్ద దుమారం రేగినా, ఆమె తీరు మాత్రం మారలేదు.. అయినా, ఇలా మూఢనమ్మకాలను ప్రచారం చేయడం, అందునా ఓ అత్యున్నత చట్టసభకు చెందిన ప్రజాప్రతినిధిగా ఈ ప్రచారం చేయడం రాజ్యాంగ వ్యతిరేకం, చట్టవిరుద్ధమని తెలిసినా బిజేపీ ఆమెపై ఎలాంటి చర్యా తీసుకోవడం లేదు. ప్రభుత్వం కూడా ఆమె నోటికి అడ్డుకట్ట వేయడం లేదు. పైపెచ్చు ప్రజ్ఞాసింగ్ సహచర ఎంపీ సాక్షి మహరాజ్ లాంటి వాళ్ళు ఆమెను బహిరంగంగా వెనకేసుకు వస్తున్నారు. ప్రోత్సహిస్తున్నారు. జేజేలు పలుకుతున్నారు.

ఈ మూఢత్వం కేవలం వ్యక్తులకు మాత్రమే పరిమితమైనది కాదు. వాస్తవానికి కమలనాథుల భావజాలమే అశాస్త్రీయతపై ఆధారపడినది. బీజేపీ ప్రచారం చేసే భావజాలంలో శాస్త్రీయత మచ్చుకైనా కనిపించదు. ఆ అశాస్త్రీయ భావజాలాన్ని మనస్ఫూర్తిగా నమ్ముతున్నారు కాబట్టే ప్రధాని మోడీ సైతం "మనకు ప్లాస్టిక్ సర్జరీ పురాణకాలంలోనే ఉంది. కాబట్టే గణేశుడికి ఏనుగు తలను అద్భుతంగా అతికించడం జరిగింది" అని పబ్లిక్‌గా ప్రవచించారు. ఒక ప్రజాస్వామ్య దేశపు ప్రధాని ఇంత అశాస్త్రీయతను ప్రచారం చేయడాన్ని చూసి ప్రపంచమే విస్తుపోయింది. అయినా బీజేపీ మోడీనే వెనకేసుకు వచ్చింది. ఆ బాటనే నడుస్తోంది. సాక్షాత్తూ దేశ ప్రధానే అలా మాట్లాడటం చూసి ప్రజ్ఞాసింగ్ లాంటి వారు మరింతగా రెచ్చిపోతున్నారు. పచ్చి అబద్ధాలను, మూఢనమ్మకాలను ప్రచారంలో పెడుతున్నారు.

మూఢత్వాన్ని నమ్మడం మూర్ఖత్వం. మూఢత్వాన్ని ప్రచారం చేయడం నేరం. నేరస్వభావులు మాత్రమే ఈ పని చేస్తారు. ప్రజలను మూఢత్వంలో ముంచి మత మనుగడ సాగించుకునేందుకు ఆరాటపడతారు. ఇప్పుడు కమలనాథులు అపనే చేస్తున్నారు. అబద్ధాలతో, అభూత కల్పనలతో, అశాస్త్రీయతతో ప్రజలను మభ్యపెట్టి, మాయచేసి, ఆశపెట్టి, భయపెట్టి తమ వెనకాల సమీకరించుకుంటున్నారు. అలా సమీకరించుకున్న జనాన్ని ఓట్లుగా మార్చుకుని రాజ్యమేలుతున్నారు. పాలకులు ఎవరైనా హేతుబద్ధ భావజాలాన్ని ప్రచారం చేయాలని రాజ్యంగం నిర్ధేశిస్తున్నా, మూఢ నమ్మకాలను ప్రచార చేయడం నేరమని చట్టం స్పష్టం చేస్తున్నా మోడీ నుంచి ప్రజ్ఞాసింగ్ వరకు కమలనాథులంతా ఎందుకిలా ప్రవర్తిస్తున్నారు. ఎందుకంటే ప్రజల దృష్టిని, ఆలోచనలనూ ప్రక్కదారి పట్టించేందుకు. భారత ఆర్థిక వ్యవస్థను ప్రయివేట్, విదేశీ బహుళజాతి సంస్థల చేతుల్లో పెడుతున్న కారణంగా నేడు ప్రజలలో ఆకలి, అశాంతి పెరిగిపోతున్నాయి. ప్రజల ఆలోచనలను ఆవైపు నుంచి మళ్లించకుంటే వాళ్ళు తిరగబడడం ఖాయం. అప్పుడు మొదటికే మోసమొస్తుంది. ప్రజల ఆలోచనలను మొద్దుబార్చేందకు, దారితప్పించేందు మూఢత్వమే మేలైన మార్గం. అందుకే ఆ మార్గాన్ని ఎంచుకున్నారు.
అవును! ఇదంతా ఎవరో ప్రజ్ఞాసింగ్ లాంటి కొందరు వ్యక్తులు చేస్తున్న నేరం కాదు. ఇదొక వ్యవస్థీకృతఎత నేరం. చాలా పద్ధతిగా, పకడ్బందీగా, జాగ్రత్తగా, సంస్థాగతంగా చేస్తున్న వ్యవస్థీకృతఎతం నేరం. ఇందులో ప్రజ్ఞా సింగ్ లాంటి వాళ్ళు తెరముందటి పాత్రధారులు. ఇలాంటి సుశిక్షుతులైన పాత్రధారులు ఇప్పుడు మన దేశంలో తెరముందు, వెనుక లక్షల మంది ఉన్నారు. వీరి చేతుల్లోనే ప్రజలల్లో శాస్త్రీయ, హేతువాద భావజాలన్ని పెంచి, వారిముందు వెలుగు దారులు పరవాలని ప్రయత్నిస్తున్న కల్బుర్గీ, దబోద్కర్ లాంటి మానవతా మూర్తులు దారుణంగా చంపబడుతున్నారు.

శాస్త్రీయతకు, హేతువుకు తమ భావజాలం చుక్కెదురని, ప్రజలు మూఢత్వాన్ని వీడితే తాము మనుగడ సాగించడం అసాధ్యమనీ కమలనాథులకు, వారి సోదరులైన సంఘ్ పరివార్ శక్తులకూ మాబాగా తెలుసు. కాబట్టే, అనుక్షణం ప్రజలను మూఢత్వంలో ముంచేందుకు ప్రయత్నిస్తున్నారు. వీరిని ఎదుర్కోకుంటే, ప్రజలనుంచి వీరిని వేరు చేయకుంటే ఈ దేశం చీకటి యుగంలోకి తిరిగి పయనిచడం తథ్యం. ఈ నేపథ్యంలో ఈ ప్రజా వ్యతిరేక శక్తులను ప్రతి చోట, ప్రతిఘటించడం ప్రగతిశీల శాస్త్రీయ శక్తుల కర్తవ్యం.

# ద్వంద్వ నీతి

హాలియా, మేజర్‌న్యూస్ ః కేంద్రంలో ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్‌షాల రాజకీయ విన్యాసాలు ఆందోళనకరం. ప్రజా పరిపాలనను గాలికొదిలేసి, కార్పొరేట్లకు మద్దతునివ్వడం, వారి అడుగులకు మడుగులొత్తుతూ రూపొందించిన చట్టాలను యిష్టారాజ్యంగా రద్దుచేస్తూ రాజకీయకద్రకు శ్రీకారం చుట్టారు. ప్రజల భావోద్వేగాలతో ఆటలాడుతూ ప్రమాదకర చర్యలకు పూనుకుం టున్న వైనానికి, ప్రస్తుతం దేశంలో చోటుచేసుకుంటున్న రాజకీయ పరిణామాలే ప్రత్యక్ష సాక్ష్యం. మతం పేర సామాన్య ప్రజల మధ్య విభేదాలు సృఎష్టించి, విభజించి పాలించే బ్రిటిష్ రూల్‌ను కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్నది. తెలుగు రాష్ట్రాల పాలకపార్టీలు ఈ ప్రమాదాన్ని గుర్తించకపోవడం చాలా బాధాకరం. ముఖ్యంగా టీఆర్‌ఎస్ విషయానికొస్తే, ఎన్నికల ముందు ఒకలా, తర్వాత మరోలా వ్యవహరిస్తున్నది. దేశానికి ప్రమాదకర శక్తులు బీజేపీ, కాంగ్రెస్‌లేనని చెప్పిన టీఆర్‌ఎస్ స్వరంలో మార్పు స్పష్టంగా వినిపిస్తున్నది. కేంద్రంలోని బీజేపీ సర్కార్ రాష్ట్రాల హక్కులు, అధికారాలను సైతం తనకు దఖలు పరుచుకునే ప్రయత్నంలో అనేక చట్టాలను ఏకపక్షంగా రద్దుచేసింది.
ప్రత్యేక ప్యాకేజీ కోరుతున్న తెలంగాణతోపాటు ప్రత్యేక హోదా ఆశిస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు పార్లమెంటులో కాశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తి కల్పిస్తున్న 370 ఆర్టికల్‌ను ఎత్తేయడానికి మోడీ సర్కారుకు తోడ్పడ్డాయి. తద్వారా తాము కూర్చున్న కొమ్మను తాము నరుక్కోవడమే అయ్యింది. ఇలా అనేక ప్రజా వ్యతిరేక బిల్లులు, రాష్ట్రాల హక్కులను హరించే చర్యలకు బీజేపీ ప్రభుత్వానికి పార్లమెంటులో తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు రెండూ మద్దతునిచ్చాయి. ప్రధానంగా సమాచార హక్కు చట్టం కోరలు పీకేసీ, తాము ఆడిందే ఆటా పాడిందే పాటగా ప్రభుత్వాన్ని నడపాలని భావించారు మోడీ, షా ద్వయం. టీఆర్‌ఎస్, వైసీపీల మద్దతును కూడగట్టుకుని ప్రజావంచకంగా వ్యవహరించారు. ఆ బిల్లు సవరణతో ఆర్టీఐ కమిషనర్ల వ్యవహారాలకు సంబంధించిన అధికారాన్ని రాష్ట్రాలు కోల్పోయాయి. కమిషనర్ల జీతభత్యాలను నిర్ణయించడంతోపాటు, ఆ పోస్టుల పదవీకాలాన్ని ఎప్పుడంటే అప్పుడు కుదించే అధికారం, కమిషనర్లను యిష్టారాజ్యంగా తొలగించే, మార్చే అధికారాన్నీ కేంద్రం తన గుప్పిట్లో పెట్టుకుంది. రాజ్యసభలో సమాచార బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపాలని కోరిన టీఆర్‌ఎస్, ఆ తర్వాత లోక్‌సభలో మాటమార్చి యూటర్న్ తీసుకుని బీజేపీకి ఓటేసింది. అంటకాగింది. తలొంచింది. ప్రశ్నించడం మానేసింది.
ప్రజాస్వామ్యానికి పట్టుగొమ్మయిన హైదరాబాద్‌లోని ధర్నాచౌక్‌ను రద్దు చేయడం ద్వారా టీఆర్‌ఎస్ నియంతృఎత్వ పోకడలను తనంతట తాను బయటపెట్టుకుంది. దీనిపై ప్రజాఉద్యమాలు వెల్లువెత్తి ధర్నాచౌక్ తిరిగి తనగొంతును వినిపిస్తున్నది. తాజాగా టీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావు రాష్ట్ర రాజధానిలో జరిగిన ఒక సభలో మాట్లాడుతూ "ప్రశ్నించే హక్కు.. ప్రాథమిక లక్షణం" అని వ్యాఖ్యానించారు. మరో అడుగు ముందుకేసి "నాతో ఉంటే దేశభక్తుడు.. లేకుంటే దేశద్రోహి ముద్ర" అనే రీతిలో బీజేపీ నేతృఎత్వంలోని ఎన్డీయే సర్కారు వ్యవహరిస్తున్నదని కూడా విమర్శించారు. మంచిదే. ఆశ్చర్యంగా కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీ, ప్రజలకు ఊతమిస్తున్న ఆర్టీఐ చట్టం కోరలు పీకేందుకు ఓటేసిన అంశం యిక్కడ గమనార్హం. అయితే టీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ ఈ విషయంలో ఒక్కమాటా మాట్లాడకపోవడం, హుటాహుటిన ప్రత్యేకవిమానంలో తన ఎంపీ జోగినపల్లి సంతోష్‌కుమార్‌ని ఢిల్లీకి పంపి అనుకూలంగా ఓటేయించడం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. ప్రజావ్యతిరేక చట్టాలు, బిల్లుల విషయంలో బీజేపీని పార్లమెంటులో ప్రశ్నించకుండా, పోరాడకుండా ప్రజాస్వామ్యాన్ని ఎలా కాపాడగలు గుతారు? రాష్ట్రాల హక్కులను ఎలా రక్షించగలుగుతారు? బీజేపీ తెచ్చిన ఆర్టీఐ చట్టంలోని నిబంధనలు ప్రజలకు, రాష్ట్ర ప్రభుత్వాలకు ఏవిధంగా నష్టమో సవివరంగా చెబుతూ కేంద్ర సమాచార కమిషన్ మాజీ కమిషనర్ మాడభూషి శ్రీధర్ తెలంగాణ, ఏపీ, ఒడిశా ముఖ్యమంత్రులకు స్వయంగా లేఖలు రాశారు. అయినా ఆయా రాష్ట్రాల సీఎంలకు చీమకుట్టినట్టయినా అనిపించలేదు సరికదా తమ అధికారాలను తామే కేంద్రానికి అప్పగించడంతోపాటు కాశ్మీర్ ప్రజలకు సమాచార హక్కు చట్టమే లేకుండా చేసిన చరిత్ర బీజేపీది, దానికి మద్దతిచ్చిన టీఆర్‌ఎస్, వైసీపీది కూడా. రాష్ట్రానికి ఆయా సమస్యల పరిష్కారం కోసం నిధులను రాబట్టడంతోపాటు నిజామాబాద్ ప్రజల చిరకాల కోరికయిన పసుపుబోర్డు ఏర్పాటుకు కేంద్రాన్ని నిలదీయడంలో టీఆర్‌ఎస్ విఫలమైంది. దేశంలో మతసామరస్యాన్ని చెరబడుతూ, యావత్ కాశ్మీర్‌ను ఓపెన్ ఎయిర్ జైల్ చేసిన బీజేపీకి వత్తాసు పలకడం ద్వారా టీఆర్‌ఎస్ ద్వంద్వ విధానాన్ని పాటిస్తున్నది. ఈ సంగతిని ప్రశ్నించడంలో తెలంగాణ రాష్ట్రాధినేత మిన్నకుండి పోతున్నారు.

# మృతుడి కుటుంబాన్ని ఓదార్చిన ఎమ్మెల్యే



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : కొండమల్లేపల్లి మండల పరిధిలోని జానీ నాయక్ తండా కూ చెందిన రామావత్ అశోక్ (21) నిన్న పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకోవడంతో విషయం తెలుసుకున్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ జానీగానితండలో మృతుడి స్వగృహానికి వెళ్లి రామావత్ అశోక్ పార్థివ దేహానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరమార్శించారు. ఎమ్మెల్యే బాలునాయక్ తో పాటు పిఏసిఎస్ చైర్మన్ జాలే నరసింహా రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహా, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముఖముల వెంకటయ్య గౌడ్, పీసీసీ మాజీ అధికార ప్రతినిధి ఎంఏ సిరాజ్ ఖాన్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఊట్కూరు వేమన్ రెడ్డి, చందునాయక్, కిన్నెర హరికృష్ణ, లక్షయ్య ఉన్నారు.

# సాయిబాబా ఆలయంలో మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ పూజలు



కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : నల్లబండగూడెం సాయిబాబా ఆలయంలో తొగర్రా యి గ్రామ మాజీ సర్పంచ్ దొంగల లక్ష్మీనారాయణ కుటుంబంతో సహా హాజరై పూజలు చేశారు. దొంగల లక్ష్మీనారాయణ దంపతులు ప్రత్యేకంగా సాయిబాబా వద్ద పూజలు నిర్వహించారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బాలరాజును ప్రకటించాలి



మోత్కూర్ మేజర్ న్యూస్ః మండలంలోని పాటిమట్ల గ్రామంలో గత పది సంవత్సరాల నుండి పార్టీ కోసం కష్టపడ్డ వ్యక్తి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆదేశానుసారం ఉమ్మడి మోత్కూర్ మండలంలో అత్యధిక కాంగ్రెస్ పార్టీ సభ్యత్వాలు (530) చేసిన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజును మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ప్రకటించాలని మాజీ ఉపసర్పంచ్ కొత్తోజు క్రిష్ణ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండా రాములు కోరారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మండలంలో తన గ్రామంలో 360 ఓట్లు అత్యధిక మెజారిటీ సాధించడానికి కృషి చేయడంతో పాటు, అందరిని కలుపుకుపోయే వ్యక్తి, ఉన్నత చదువులు చదివి సమాజానికి సేవ చేసే మంచి మనసున్న వ్యక్తి బాలరాజు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు గ్రామాలలో పార్టీ సభ్యత్వాలు చేసిన వ్యక్తిగా పార్టీ కోసం అహర్నిశలు కృషిచేసిన గౌడ సామాజిక వర్గానికి చెందిన పేదింటి బిడ్డ బాలరాజు గౌడ్‌కు మార్కెట్ చైర్మన్ పదవి ఇస్తే బాగుటుందని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు యాదయ్య, రచ్చ విఠల్‌రెడ్డి, ఎగమాటి వెంకట్‌రెడ్డి, ఎల్ ఎల్లారెడ్డి , గోల్యాల రాంరెడ్డి, అనిల్ కుమార్, రాజిరెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్యకు బయలుదేరిన రామభక్తులు




మోత్కూర్, మేజర్ న్యూస్ః శ్రీ బాల రాముడు దర్శనానికి అయోధ్యకు మోత్కూర్ రామ భక్తులు ఆదివారం భువనగిరి పార్లమెంటు నుండి అయోధ్యకు వేసిన ప్రత్యేక రైలులో తరలివెళ్లారు. వారికి బిజెపి నాయకులు, రామభక్తులు దాసరి మల్లేశం, కొణతం నాగార్జునరెడ్డి, గౌరు శ్రీనివాస్‌గుప్తా, బయ్యని రాజు, గుజ్జ సత్యనారాయణ, గౌరు చంద్రశేఖర్, గౌరు సత్యనారాయణ, సజ్జనం మనోహర్, సిహెచ్ మల్లేశం, కె.కృష్ణ, మోహన్ రెడ్డి, మధుసూధన్‌రెడ్డి, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక



నాగారం, మేజర్‌న్యూస్ ః మండలంలోరి ఈటూరు గ్రామశాఖ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా వంగూరి నరేష్, ప్రధాన కార్యదర్శిగా గోద దాటి సైదులు ఎన్నికైనట్లు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుఉలు యల్మకంటి సోమయ్య తెలిపారు. ఉపాధ్యాక్షులుగా కన్నెబోయిన లింగస్వామి, కారుపోతుల నరేష్ కార్యదర్శిగా, కొడారి నరేష్ సహాయ కార్యదర్శిగా బొట్టు మధు కోశాధికారిగా కొండ నరేష్, సోషల్ మీడియా కొఆర్డినేటర్‌గా వంగూరి కుమారులు ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారికి నియామక పత్రాలు అందజేశారు. అనంతరం నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన పార్టీ ముఖ్యులకు మరియు యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మండల అధ్యక్షులకి కృతజ్ఞతలు తెలిపారు.

***తుర్కపల్లి ః*** దత్తాయిపల్లి గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు దానబోయిన నవీన్, ప్రవీణ్ మాతృమూర్తి దానబోయిన నర్సమ్మ అనారోగ్యంతో బాదపడుతూ ఇటీవల మృతి చెందడం జరిగింది. తుర్కపల్లి మండల కాంగ్రెస్‌పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ వారిని పరమార్శించి మనోధైర్యం కల్పించారు. వారి కుటుంబానికి 50 కిలోలో బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో దానబోయిన నర్సయ్య. దేవరుప్పల బాలయ్య, దాన బోయిన మల్లేశం, దానబోయిన బొందయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కుమార్తె అరుంధతికి ఆశీస్సులు అందజేస్తున్న విప్

## పేదలకు వైద్య సేవలు అందిస్తా

## - బీర్ల అరుంధతి ప్రకటన

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : తన ఎంబీబీఎస్ చదువు పూర్తయిన తర్వాత ఆలేరు నియోజకర్గంలోని పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తానని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే కుమార్తె బీర్ల అరుంధతి ప్రకటించారు. ఆదివారం ఆమె జన్మదినం సందర్భంగా బీర్ల దంపతులు ఆశీస్సులు అందించారు. అనంతరం కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన జన్మదిన కేక్ ను ఆమె కట్ చేశారు. నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు అరుంధతికి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు.



# శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి విరాళం అందించిన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్గొండ మున్సిపాలిటీ ఓల్డ్ సిటీ హనుమాన్‌నగర్ లో నూతనంగా నిర్మించే శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి 25 లక్షల విరాళం అందిస్తాను అని హామీ ఇచ్చి నేడు 10లక్షల రూపాయల విరాళం మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, ద్వారా ఆలయ కమిటీ సభ్యులకు అందజేసిన - మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. ఆలయంలో ప్రతిష్ట చేసిన 18 అడుగుల హనుమాన్ విగ్రహం కూడా మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఇప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్ భైరగోని రాజా గౌడ్, జడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, కౌన్సిలర్ కేసాని వేణుగోపాల్ రెడ్డి, గుండెబోయిన వెంకటేశ్వర్లు, మద్ది శ్రీను, మామిడి కార్తీక్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి విజయ సంకల్ప యాత్రను జయప్రదం చేయాలి

## నకిరేకంటి మొగులయ్య

## బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి

రామన్నపేట, మేజర్‌న్యూస్ : బిజెపి విజయ సంకల్ప యాత్రను జయప్రదం చేయాలని, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నకరకంటి మొగులయ్య అన్నారు. ఆది వారం బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో బిజెపి మండల అధ్యక్షులు తాటిపాముల శివకృష్ణ గౌడ్ అధ్యక్షతన మండల కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ నకిరే కంటి మొగులయ్య పాల్గొని మాట్లాడుతూ ఈనేల 20వ తేదీన ప్రారంభమయ్యే విజయ సంకల్ప యాత్రను జయప్రదం చేయాలని ఆయన అన్నారు. తెలంగాణలో 17 ఎంపీ సీట్లు గెలిపి లక్ష్యంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రివర్యులు జి.కిషన్ రెడ్డి, విజయ సంకల్పయాత్ర పేరుతో ఈనెల 20వ తేదీ నుండి భువనగిరి పార్లమెంట్ పరిధిలో భువనగిరి నుండి ప్రారంభమయ్యే యాత్రను అన్ని నియోజకవర్గాలను కలుపుకుంటూ యాత్ర కొనసా గుతుందని, యాత్రలో రాష్ట్ర జిల్లా మండల గ్రామాల నాయకులు కార్యకర్తలు విధిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఆయన అన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రతీ కార్యకర్త బూత్ స్థాయి నాయకులు గెలుపే లక్ష్యంగా పనిచేయాలని, నకరకంటి మొగులయ్య కోరారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ మాడూరి ప్రభాకర్ రావు, సింగిల్ విండో డైరెక్టర్ కన్నెకంటి వెంకటేశ్వరచారి, పల్లపు దుర్గయ్య, దావనూరి వెంకటేష్, రచ్చ ఆనంద్, మద్దెలపూరి ఐలయ్య, రాపోలు నరేష్, బండా మధుకర్ రెడ్డి, బట్టే రమేష్, జల్లా లక్ష్మీనారాయణ, రాపోలు స్వామి, తాటిపాముల లింగస్వామి, రాపోలు అరవింద్, ముత్యాల స్వామి, దావూనూరి అజయ్, చెరుపల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల సృజనాత్మకతను పెంపొందించడమే ఎస్ఎఫ్ఐ లక్ష్యం

## కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి సందెల రాజేష్




బీబీనగర్,మేజర్,న్యూస్: విద్యార్థులు సృజనాత్మకతను పెంపొందించడమే ఎస్ఎఫ్ఐ లక్ష్యం అని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి సందెల రాజేష్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని లిటిల్ బర్డ్స్ హైస్కూల్‌లో 6వ తరగతి విద్యార్థులకు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న టాలెంట్ పరీక్షలో భాగంగా మండల కేంద్రంలోని అన్ని పాఠశాలల విద్యార్థులతో కలిపి ప్రతిభ పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సందెల రాజేష్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రశ్నాపత్రాన్ని విడుదల చేసి మాట్లాడారు. అధ్యయనం పోరాటం అనే నినాదాన్ని ముందుకు తీసుకుపోతూ విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మక శక్తిని వెన్ను తట్టి వెలికి తీసే విధంగా ప్రోత్సహిస్తున్నది విద్యార్థుల సమస్యల పరిష్కారానికి అనునిత్యం పోరాడుతూనే విద్యార్థుల చదువుల్లో సైతం ముందుండాలని ఈ పోటీ ప్రపంచంలో విద్యార్థులు అగ్రభాగాన నిలబడాలని ఎస్ఎఫ్ఐ విద్యార్థులకు గుర్తు చేస్తూ త్వరలో జరుగుతున్న పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేసేందుకు టాలెంట్ టెస్ట్ ఎంతగానో ఉపయోగపడతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు లోకదాసు పవన్, దేవరాజ్,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందిస్థాయి

## యువత అన్ని రంగాల్లో రాణించాలి

## బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోళి పింగల్ రెడ్డి

బీబీనగర్,మేజర్,న్యూస్: గ్రామీణ క్రీడల వలన యువతలో స్నేహ భావం పెంపొంది సమాజ అభివృద్ధికి తోడ్పటును అందిస్తారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోళి పింగల్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని రహీంఖాన్‌గూడెం గ్రామంలో ప్రతి సంవత్సరం యువకులు ఏకమై నిర్వహించే ర హీంఖాన్‌గూడెం ప్రిమియర్ లీగ్-7ను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోళి పింగల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించి పింగల్ అన్న సేవాదల్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు టీషర్టులను అందజేశారు. ఈ సందర్భంగా పింగల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో నిర్వహిస్తున్న క్రీడల వలన యువతలో ఆత్మవిశ్వాసం పెరిగి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అదిరోహించడానికి తోడ్పతాయని తెలిపారు. అంతే కాకుండా స్నేహ భావం,ఐక్యమత్యాన్ని పెంపొందించి జీవితంలో గెలుపోటములను సమానంగా స్వీకరించడానికి దోహదపడతాయని అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని తెలిపారు. యువత చెడు మార్గంలో వెళ్లకుండా చదువుతో పాటు క్రీడలపై ఆశక్తి పెంచుకోవాలన్నారు. గెలిచిన వారు ఓడిన వారిని హేళన చేయకుండా స్నేహ పూర్వకంగా మెలగాలని సూచించారు. గ్రామంలో యువత కుల,మత రాజకీయాలకు అతీతంగా సంఘటితమై క్రీడలను నిర్వహిస్తున్న నిర్వహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు ఎండి అక్బర్,మాజీ జెడ్పిటీసీ సందిగారి సబ్బయ్య,మాజీసర్పంచ్ మంచాల రవికుమార్,పింగల్ అన్న సేవాదల్ గౌరవ అధ్యక్షులు కాసుల రఘునందన్ గౌడ్, పింగల్ అన్న సేవాదల్ అధ్యక్షుడు ఎండి మోయిన్,ఉపాధ్యక్షుడు తుమ్మల నరసింహ రెడ్డి, యువజన విభాగం మండల అధ్యక్షుడు ఎలుగల నరేందర్, మంచాల ప్రభాకర్, ఎండి అస్లాం, సత్యనారాయణ,నగేష్,సుమన్ రెడ్డి,నరహరి, కుమార్ పాల్గొన్నారు.



# శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ తల్లి ఆలయ పుష్కర వార్షికోత్సవం



భువనగిరి, మేజర్‌న్యూస్:భువనగిరి పట్టణంలోని పోచమ్మవాడలో వెలసిన శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవంను ఆదివారం అత్యంత బైభవపేతంగా భక్తుల నడుమ నిర్వహించారు. ఉదయం 7గంటలకు ఉత్సవ విగ్రహ ఊరేగింపు, జాలధివాసము, గోపుజ,పంచగవ్య ప్రాశానము,ఆఖండ దీపారాధన, ఆమ్మవారికి ఆబిషేకము,సర్వతో భద్ర వాస్తు క్షేత్రపాలక యోగిని నవగ్రహ మండపారాధన,కలశ స్దాపన, కుంకుమార్చన,ఆగ్ని ప్రతిష్ట,గణపతి వోమము మరియు అమ్మవారికి మూల మంత్రాలతో లలితా వోమమును ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు.

## భువనగిరి పార్లమెంట్ నుండి

# 1350మంది భక్తులు అయోద్య దివ్య దర్శన్




భువనగిరి మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టా త్యకంగా చెపట్టిన అయోద్య దివ్య దర్శన్ కార్యక్రమ ములో భాగంగా ఆదివారం భువ నగిరి పార్లమెంట్ పరిధి నుండి 1350మంది భక్తులు భువనగిరి రైల్వే స్టేషన్ నుండి బయలు దేరినారు. ఈ సందర్బంగా ప్రత్యేక రైల్‌కు బిజెపి రాష్ట్ర ప్రదాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు జెండా ఊపి రైలును ప్రారంబించారు. ఈ సందర్బంగా జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ మాటలాడుతు శ్రీరాముని భక్తులకు,ఆర్ధిక స్దోమత లేని వారికి శ్రీరాముని దర్శించుకునే వారికి నరేంద్ర మోడీ ఈ మంచి అవకాశంను ప్రవేశ పెట్టినారని తెల్పారు. ఈ అవకాశంను ప్రతి హిందు భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం భువనగిరిలో 20వ తేదిన విజయ సంకల్ప యాత్ర బహిరంగ సభ కోసం స్దల పరిశీన చేసారు. అ రోజు రాష్ట్ర అధ్యక్షులు మరియు కేంద్ర మంత్రి వర్యులు కిషన్‌రెడ్డి పాల్గోనడం జరుగుతుందని తెల్పారు. ఈ కార్యక్రమములో పార్లమెంట్ ప్రభాకర్ పాపన్న ,పార్లమెంట్ కన్వీనర్ లింగస్వామి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం,పడాల శ్రీనివాస్,అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ,చేరికే శ్రీనివాస్,దంతూరి సత్తయ్య,భరత్,జిల్లా ఉపాధ్యక్షులు చందా మహేందర్ ,అధ్యక్ష కార్యదర్శులు పాదరాజు ఊమాశంకర్ రావు,ఉడత బాస్కర్,తదితరులు పాల్గోన్నారు.

# డీఎస్పీని కలిసిన కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్ అమరరావు శ్రీనివాసు

చివ్వెంల మేజర్‌న్యూస్, ఇటీవల నూతనంగా భాద్యథలు స్వీకరించిన సూర్యాపేట డిఎస్పి జి. రవి ని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ అమరాపురం శ్రీనివాస్ ఆదివారం డీఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వంగా కలిసి వారికి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలో మాజీ వార్డ్ మెంబర్ ఐతరాజు రాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొల్లికొండ కనకయ్య పాల్గొన్నారు.

# నేడే భువనగిరిలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ప్రారంబోత్సవం

## - కూర వెంకటేశ్



భువనగిరి, మేజర్‌న్యూస్:భువనగిరి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యలయం ను ఉదయం 11 గంటలకు పూజా కార్యక్రమాలతో ప్రారంబించడం జరుగుతుందని భువనగిరి పట్టణ కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు కూర వెంకటేశ్ తెల్పారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిధిగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి పాల్గోంటున్నారని తెల్పారు. ఈ కార్యక్రమమునకు కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు,కౌన్సిలర్లు,మహిళ నాయకురాలు, కార్యకర్తలు,కాంగ్రేస్ అనుబంద సంఘాల నాయకులు పాల్గోనాలని కోరారు.

# మత సామరస్యాలకు ప్రతీక హజ్రత్ అబ్బాస్ దర్గా షరీఫ్

## హాజ్రత్ అబ్బాస్ 55వ ఉర్సు దర్గా షరీఫ్ ఉరుసు

## 21 తేదీ నుండి 23 తేదీ వరకు ఉత్సవాలు, దర్గా ముత్తావలి మహమ్మద్ చాంద్ పాషా

చింతపల్లి, మేజర్‌న్యూస్ : మత సామ్రాస్యాలకు ప్రతీక ఉర్సు ఉత్సవాలను అని దర్గా ముత్తావలి మహమ్మద్ చాంద్ పాషా అన్నారు. నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం పీకే మల్లేపల్లి గ్రామంలో 55వ హాజ్రత్ అబ్బాస్ దర్గా ఎ.షరీఫ్ ఉరుసు ప్రతి సంవత్సరం లాగే అంగరంగ వైభవంగా సంస్కృతిక కార్యక్రమాలుచే నిర్వహించబడుతున్నదని నిర్వాహకులు తెలిపారు. తేది.21-02-2024 బుధవారం రాత్రి 11.00 గంటల నుండి దర్గా ముత్తవల్లి జనాబ్ మహ్మద్. చాంద్ పాషా చే గంధం(సందల్)ఒంటె పై భక్త జన సందోహంతో ఊరేగింపుగా తెల్లవారుజామున గం 5-00 సమర్పించబడుతుంది. తేది 22-02-2024 గురువారం ఉదయం 11-00గం.ల నుండి మ.గం 3-00 ల వరకు భారీ ఎత్తున దర్గా భక్త బృందం వారిచే 39వ అన్నదానం జరుపబడును. తేది.23-02-2024 శుక్రవారం భక్తులచే చిరాకులు దీపారాధనలు,న్యాజులు కందూర్లు, మొక్కుబడులు చెల్లించబడుతుంది. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనవలసిందిగా దర్గా కమిటీ తెలిపారు. ఉర్సు ఉత్సవాల సందర్భంగా 75 అడుగుల ఎత్తు మక్కా మదీనా బొమ్మను ఎలక్ట్రికల్ ఫోకసింగ్ చేస్తున్నట్టు వారు తెలిపారు. ఆర్కెస్ట్రా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. అదేవిధంగా ఓం శ్రీగిరి మక్కా మహేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం కూడా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. 21వ వార్షికోత్సవ మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. 21 తేదీ బుధవారం నుండి 23 శుక్రవారం వరకు పూజలు, మూలమంత్ర రుద్ర హెూమం ,తీర్థ ప్రసాద వినియోగం ఉంటుందని వారు తెలిపారు. 21 తేదీ బుధవారం ఉదయం ఓం శ్రీ మక్కా మహేశ్వర స్వామి వారికి కళ్యాణము వైభవంగా నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు వారు తెలిపారు. చైర్మన్ కె.వి .రమేష్ రాజు,. వైస్ చైర్మన్ ఎండి. జానీ మియా, సెక్రెటరీ తాల్ల కృష్ణ ,జాయింట్ సెక్రెటరీ జెల్లా అబ్బయ్య, ట్రెజర్ సిహెచ్ .కృష్ణ, సబ్ ట్రెజరర్ ఎండి. యూసుఫ్ పాష, కన్వీనర్ కే.రామదాసు, ఆర్గనైజర్. ఎండి సయ్యద్ పాషా, ఈ దర్గా కమిటీ ఆధ్వర్యంలో ఉర్సు కార్యక్రమంలు నిర్వహించబడుతున్నట్టు తెలిపారు. ముఖ్య నాయకులు హాజరవుతున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. చింతపల్లి పోలీసుల ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు చింతపల్లి ఎస్ఐ బి.యాదయ్య తెలిపారు.



# స్వేచ్ఛ తెలంగాణ ఆధ్వర్యంలో స్వేచ్ఛ గొంతుక ప్రాజెక్ట్ అభివృద్ధి

**- ఇది ఒక తెలుగు వాయిస్ అసిస్టెంట్ - కంప్యూటర్లు, ఫోన్లలో తెలుగు భాషలో మనుషులు వలె మాట్లాడేలా శిక్షణ**

హైదరాబాద్, మేజర్ న్యూస్ : తెలుగు భాషలోని స్థానిక యాసలను సంగ్రహించాలన్న ఉద్దేశంతో స్వేచ్ఛ తెలంగాణ స్వేచ్ఛ గొంతుక ప్రాజెక్ట్ ను రూపొందించింది. స్వేచ్ఛ తెలంగాణ సంస్థ మొట్టమొదటి సారి తెలుగు ఆపరేటింగ్ సిస్టమ్, ఏఐ చందమామ కథలను రూపొందించింది. ఇది రెండో ప్రయత్నం. తెలుగు వాయిస్ అసిస్టెంట్‌ను అభివృఎద్ధి చేయడానికి, ప్రజా భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి ఈరోజు ఏఐ తెలుగు కచేరీ గచ్చిబౌలి లో నిర్వహించారు. గాయకుడు, స్వరకర్త రామ్ మిరియాల కచేరీలో పాడతారు. స్వేచ్ఛ గొంతుక ప్రాజెక్ట్ అనేది తెలుగు భాషలో కంప్యూటర్లు, ఫోన్లు మనుషుల్లా మాట్లాడేలా శిక్షణ ఇచ్చే కార్యక్రమం. ఫిబ్రవరి 2024 చివరి నాటికి పది వేల గంటల వాయిస్ డేటాను సేకరించే లక్ష్యంతో ఉంది. ఎవరైనా తమ వాయిస్‌ని ఇవ్వవచ్చు, తెలుగులో తదుపరి తరం ఏఐకి శక్తినిచ్చే డేటాసెట్‌ను రూపొందించడంలో సహాయపడినట్టు అవుతుంది. ఈరోజు జరిగే ఏఐ తెలుగు కచేరీ కి ఫ్యామిలీ అంతా యాభై తెలుగు వాక్యాలను రికార్డ్ చేయడం ద్వారా కచేరీకి టికెట్ లభిస్తుంది. ఇవన్నీ మార్చి 2024 చివరి నాటికి జరిగే స్వేచా ఏఐ డేస్ కాన్ఫరెన్స్‌లో ప్రదర్శించనున్నారు. ఉచిత సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ మోడల్‌తో స్థానికులకు గ్లోబల్ సాఫ్ట్‌వేర్ పరిష్కారాలను అందించడం స్వేచ్ఛ తెలంగాణ లక్ష్యం. ఇది మీడియా, టెక్నాలజీ కమ్యూనిటీలో గణనీయమైన పురోగతిని సాధించింది. తెలంగాణ అంతటా వివిధ కళాశాలల నుంచి ఏఐ చందమామ



కథలు డేటాథాన్‌లో ఎనిమిది వేల మందిని నిమగ్నం చేసింది. జనవరి 6, 2024న బాహుబలి సినిమా నిర్మాత శోభు యార్లగడ్డ మా స్వేచ్ఛ ఏఐ చందమామ కథల భాషా నమూనాను ప్రారంభించారు.

# మూడుముళ్ల బంధం.. ఏడుతరాల అనుబంధం

**శంభీపూర్ క్రిష్ణ**



దుందిగల్ నేజర్ న్యూస్ : వివాహం ప్రతి మనిషి జీవితంలో ఒక అనిర్వ చనీయ మని, మూడుముళ్ల బంధం.. ఏడుతరాల అనుబంధం అని కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ పేర్కొన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మునిసి పాలిటీ పరిధి బహదూర్ పల్లిలోని మేకల వెంకటేష్ ఫంక్షన్ హాల్ లో శంభీపూర్ నివాసులు అర్కల సురేష్ ముదిరాజ్ కుమార్తె వివాహ వేడుకల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ వ్యవస్థ బలోపేతంగా ఉండడానికి పునాది పరిణయం

**ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు**

దుందిగల్ మేజర్ న్యూస్ : కుటుంబ వ్యవస్థ బలోపేతంగా ఉండడానికి పునాది పరిణయమని, తరాలు మారిన, ఆర్థిక అంతరాలు పెరిగిన పెళ్లి వేడుక ప్రాధాన్యం మాత్రం మారలేదని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పేర్కొన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాల్లో జరిగిన వివాహ వేడుకలకు ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూ వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతి నిధులు, పార్టీ శశ్రేణులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# కిస్‌వాహ్ జ్యువెల్లరి షాప్‌లో దోపిడికి పాల్పడిన నిందితులను అరెస్ట్

**నగర టాస్క్‌ఫోర్స్ పోలీసులు**

**నిందితులనుంచి రూ.24లక్షల విలువైన అభరణాల స్వాధీనం**





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః చాదర్‌ఘాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ముగ్గురు నిందితులుకల్సి కిస్‌వాహ్ జ్యూవెల్లరి షాప్ నిర్వాహకులను బెదిరించి,జ్యూవెల్లరి వస్వువులను దొంగిలించిన నిందితులను కేవలం 16 గంటల్లోనే కమీషనర్ ఆఫ్ టాస్క్‌ఫోర్స్,సౌత్ -ఈస్ట్ టీమ్ పోలీసులుకల్సి నిందితులను అరెస్టుచేసి,వారి వద్దనుంచి రూ.24లక్షల విలువైన జ్యూవెల్లరి వస్తువులను ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించి టాస్క్‌ఫోర్స్ సౌత్-ఈస్ట్ జోన్ డి.సి.పి. జానకీ ధరావత్ తెలిపిన వివరాల ప్రకారం....కొంపల్లి స్కై గార్డెన్‌కు చెందిన నజీమ్ అజీజ్ కొటాడియా (36),జీడిమెట్ల సుభాష్‌నగర్ ప్రాంతంలో ఉంటున్న షౌకత్ రైనీ (19),వారీస్ (18)లు స్నేహితులు. ఏ-1 వ్యాపారికాగా, మిగతా ఇద్దరు రాపిడో రైడర్‌గా పనిచేస్తుంటారు. ఈ ముగ్గురుకల్సి మలక్‌పేట్‌లోని అక్బర్‌బాగ్‌వద్దగల కిస్‌వాహ్ జ్యువెల్లర్స్ షాప్‌లో చాకచక్యంగా చోరవడి,షాప్ నిర్వాహకులను కత్తులతో బెదిరించి,విలువైన జ్యూవెల్లరీలను దొంగిలించి పరారయ్యారు. దీంతో షాప్ యాజమాని నేరుగా చాదర్‌ఘాట్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, కమీషనర్ ఆఫ్ టాస్క్‌ఫోర్స్,సౌత్-ఈస్ట్ జోన్ టీమ్,చాదర్‌ఘాట్ క్రైమ్ టీమ్‌ల బృందంకల్సి సి.సి.కెమెరాలద్వారా పూర్తి సమాచారాన్ని సేకరించి, ధర్యాప్తును ప్రారంభించగా, తప్పించుకుని పరారయిన ముగ్గురు నిందితులను కేవలం 16 గంటల్లోనే పట్టుకుని,వారివద్దనుంచి సుమారు రూ.24లక్షల విలువైన బంగారు అభరణాలు, సిల్వర్ అభరణాలు, మూడు ద్విచక్రవాహనాలు, రెండు సెల్‌పోన్లు,రెండు ఫెస్ మాస్కలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని డి.సి.పి. జానకీ ధరావత్ తెలిపారు. ఈ దాడిలో టాస్క్‌ఫోర్స్ అదనపు డి.సి.పి. అందె శ్రీనివాస్‌రావు, సౌత్-ఈస్ట్ జోన్ అదనపు డి.సి.పి. జి.మనోహర్,మలక్‌పేట్ డివిజన్ ఏ.సి.పి. జి. శ్యామ్‌సుందర్, టాస్క్‌ఫోన్స్ ఇన్‌స్పెక్టర్ ఎస్. సైదాబాబు,చాదర్‌ఘాట్ ఇన్‌స్పెక్టర్ వై. ప్రకాష్‌రెడ్డి, అదనపు ఇన్‌స్పెక్టర్ జి. సంజీవ్,ఎస్.ఐ. పి. సాయిరామ్,ఎం. అనంతచారి తోపాటు పోలీసులు మహ్మద్ ఇమ్రాన్,పి.ఎన్.శ్రీకాంత్,నయీామ్ ఖాన్,అభిషేక్, యూసుఫ్,శుభాకాంత్ రెడ్డి,సౌత్-ఈస్ట్ టాస్క్‌ఫోర్స్ టీమ్ పాల్గొన్నారు.

# దావంగెరె షుగర్ కంపెనీ లిమిటెడ్ క్యు3 24లో అద్భుత లాభాలు




సోమాజిగూడ/మేజర్ న్యూస్: షుగర్, సస్టైనబుల్ పవర్ మరియు ఇథనాల్ సొల్యూషన్స్లో అగ్రగామిగా ఉన్న దావంగెరె షుగర్ కంపెనీ లిమిటెడ్, 2023 డిసెంబర్ 31తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల అన్‌డిట్ చేయని ఆర్థిక ఫలితాలను 14 ఫిబ్రవరి 2024న జరిగిన బోర్డు సమావేశంలో ఆమోదించింది.గత త్రైమాసికంతో పోలిస్తే, దావణగెరె షుగర్ కంపెనీ లిమిటెడ్ మొత్తం ఆదాయంలో గణనీయమైన 190% పెరుగుదలను సాధించింది, అదనంగా, వ్యర్థ మొలాసిస్ కిణ్వ ప్రక్రియను ద్రవీకృఎత కార్బన్ డయాక్సైడ్ మరియు డ్రై ఐస్గా మార్చడానికి ఛ 3 కోట్ల పెట్టుబడికి సి. ఓ 2 ప్లాంట్ను ప్రారంభించడాన్ని కంపెనీ బోర్డు ఆమోదించింది. 1970లో దాని ప్రారంభం నుండి, దావంగెరె షుగర్ కంపెనీ లిమిటెడ్ కర్ణాటకలోని కుక్కువాడలో దాని స్థానం నుండి అభివృఎద్ధి చెందింది, ఇది నగరం యొక్క అభివృఎద్ధిలో ముఖ్యమైన భాగం. ఇన్నోవేషన్ పట్ల నిబద్ధతలో భాగంగా, కంపెనీ తన ఉత్పత్తి పోర్ట్ఫోలియోను షుగర్కు మించి సస్టైనబుల్ పవర్ మరియు ఇథనాల్ సొల్యూషన్స్గా విస్తరించింది. దీని సమర్పణలు సాంప్రదాయం మరియు ఆధునికత యొక్క సామరస్య సమ్మేళనాన్ని ప్రతిబింబిస్తాయి, వినియోగదారులకు విభిన్నమైన అధిక-నాణ్యత ఉత్పత్తులను అందిస్తాయి.దాని రిఫైనరీ మరియు అధిక సామర్థ్యం గల ఇథనాల్ సదుపాయంతో, దావణగెరె షుగర్ ఫ్యాక్టరీ సుస్థిరతలో అగ్రగామిగా నిలుస్తుంది. జీరో వేస్ట్ గ్రీన్ ఎనర్జీ సూత్రాలకు దాని నిబద్ధతతో పాటు, కంపెనీ స్థానిక జీవనోపాధిని చురుకుగా ప్రోత్సహిస్తుంది మరియు గణనీయమైన ఉపాధి అవకాశాలను అందిస్తుంది.ప్రస్తుతం, దావంగెరె షుగర్ కంపెనీ లిమిటెడ్ దాని విస్తారమైన చక్కెర కర్మాగారంలో 6000 టి.వి.డి (రోజుకు టోన్ల చెరకు చూర్ణం) సామర్థ్యాన్ని కలిగి ఉంది. సుమారు 2,83,874 చదరపు అడుగుల విస్తీర్ణంతో, కంపెనీ షుగర్ యూనిట్ సామర్థ్యం పట్ల కంపెనీ అంకితభావాన్ని ప్రదర్శిస్తుంది. అంతేకాకుండా, 6 లక్షల క్వింటాళ్ల చక్కెరను నిల్వ చేయగల ఐదు పెద్ద గిడ్డంగుల స్థాపన, అతుకులు లేని సరఫరా గొలుసును నిర్ధారిస్తూ పటిష్టమైన నిల్వ మరియు పంపిణీ సామర్థ్యాలపై దాని ప్రాధాన్యతను నొక్కి చెబుతుంది.

# ఘనంగా కుషాయిగూడ పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



కాప్రా, మేజర్ న్యూస్,.. కుషాయిగూడ ఉన్నత పాఠశాలలో 1997-98లో పదో తరగతి చదువుకున్న పూర్వవిద్యార్థులు ఆదివారం కాటమయ్య ఫంక్షన్ హాల్లో సిల్వర్ జుబిలీ సమావేశం నిర్వహించారు. . అనంతరం ఆనాటి గురు వులు రమేశ్ రెడ్డి, ని ఘనంగా సత్కరించి ఆశీర్వాదం తీసుకున్నారు ఈ కార్యక్రమంలో రాము గౌడ్, శ్రీనివాస్, సుధాకర్, శ్రీకాంత్, పాండు, శ్రీధర్, రాజు, ఉపేందర్, రామకృఎష్ణ రేడ్డి,శవ్రణ్, సంతోష్ ,శ్రీశైలం, వేణుగోపాల్ రెడ్డి, విజయ, పద్మ, అరవింద, కవిత, సుశీల, లలిత తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం




దేవరకొండ, మేజర్‌న్యూస్ ః మండలంలోని మైనంపల్లి గ్రామ పంచాయతీలోని ఎంన్ విద్యామందిర్ స్కూల్లో శనివారం స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులే ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు వాళ్ల యొక్క విధులు నిర్వహించారు. ప్రజా ప్రతినిధులుగా అధికారులుగా, ఉపాధ్యాయులుగా వారి యొక్క ప్రతిభా పాటవాలతో అందరిని ఆకట్టుకున్నారు. సీఎంగా సాయిరాం, కలెక్టర్‌గా శ్రావణి, డిఇఓగా గణేష్, ప్రిన్సిపల్‌గా అక్షర, ఉపాధ్యాయులుగా అశ్విని, పూ. తమ తమ విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బెజవాడ శంకర్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు నిజ జీవితంలో తమ యొక్క లక్ష్యాలను చేదించే విధంగా ముందుకు వెళ్లాలని ఆకాక్షించారు. అదేవిధంగా తల్లిదండ్రులకు వారి యొక్క కలలను సహకారం చేయాలని సూచించారు. ఈ యొక్క కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ నరేష్ చారి, ప్రిన్సిపాల్ శంకర్ గౌడ్, ఉపాధ్యాయినిలు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

## ప్రముఖ పారిశ్రామికవేత్త కునూరు సాయికుమార్ గౌడ్



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని బోగారం గ్రామానికి చెందిన దుబ్బాక ప్రసాద్ గౌడ్ గత కొన్ని రోజులుగా వైద్య పరీక్షలు చేయించుకోలేని స్థితిలో ఉండి అప్పన్న హస్తం కోసం ఎదురు చూస్తున్న తరుణంలో, గ్రామానికి చెందిన కాంగ్రెస్ జిల్లా నాయకులు ప్రముఖ పారిశ్రామికవేత్త కునూరు సాయికుమార్ గౌడ్ సహృదయంతో స్పందిస్తూ 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. వీరి వెంట పాల్గొన్నవారు. కూనురురాజు గౌడ్. కునూరు నరేష్ గౌడ్, కడారి లక్ష్మణ్, ఎస్ కే.మోహిన్, కందగట్ల భాస్కర్, బైకాని మల్లేష్, రాపోలు నాగరాజ్, అంతటి సంపత్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కునూరు సాయికుమార్ గౌడ్‌కు బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# నేడు ఎమ్మెల్యే రాక

చింతపల్లి, మేజర్‌న్యూస్ : దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ చింతపల్లి మండలంలో పలు అభివృద్ధి పనులు, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు వస్తున్నట్లు ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం తెలిపారు. అదేవిధంగా వెంకట పేట గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల తో పాటు వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు వస్తున్నట్లు మాజీ సర్పంచ్ జితేందర్ రెడ్డి తెలిపారు. వివిధ గ్రామాలలోని అభివృద్ధి ప్రారంభోత్సవాలకు వస్తున్నట్లు వివిధ గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు, మండల నాయకులు తెలిపారు.

# నేడు వెల్లంకి గ్రామానికి గవర్నర్ రాక

రామన్నపేట, మేజర్‌న్యూస్ : నేడు మండంలంలోని వెల్లంకి గ్రామానికి, రాష్ట్ర గవర్నర్ తమళసై సౌందర్య రాజన్ విచ్చేయనున్నారని, డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య గ్రంథాలయం భవనాన్ని ప్రారంభిస్తారని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 11.30. గంటలకు హైదరాబాదు నుండి బయలుదేరి మధ్యాహ్నం 1.00 గంటలకు రామన్నపేట మండలం వెల్లంకి గ్రామం చేరుకొని "డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య గ్రంథాలయం" భవనానికి ప్రారంభోత్సవం గావిస్తారని, అనంతరం తిరిగి మధ్యాహ్నం 2.00 గంటలకు హైదరాబాద్ రాజ్ భవన్ బయలుదేరి వెళతారని ఆయన అట్టి ప్రకటనలో తెలిపారు.

### రేపు హైదరాబాదులోని సుందర విజ్ఞాన కేంద్రంలో జరుగు

# రాష్ట్ర భూ సదస్సును జయప్రదం చేయండి

## జి.నాగయ్య వ్యకాస రాష్ట్ర అధ్యక్షుడు

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : భూమిలేని పేదలకు ప్రభుత్వ భూములు పంపిణీ చేయాలని జరుగు భూ పోరాటాలకు సిద్ధం కావాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య పేదలకు పిలుపునిచ్చారు. ఆదివారం నల్లగొండలోని దొడ్డి కొమరయ్య భవన్‌లో జరిగిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ గత రెండు మూడు సంవత్సరాలుగా రాష్ట్రంలో ఇళ్ల స్థలాలు ఇల్లు లేని పేదలంతా ప్రభుత్వం పడవగా ఉన్న ప్రభుత్వ భూములు గుడిసెలు వేసుకొని నివాసముంటున్న పేదల పైన అక్రమ కేసులు పెట్టి గుడిసెలను తొలగించడం అనేది జరిగింది. కొన్నిచోట్ల గుడిసెలను ప్రభుత్వ యంత్రాంగం తగలబెట్టి పేదలని భయభ్రాంతులకు గురి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు భూమిలేని పేదలకు 250 గజాలు ఇంటి స్థలం ఇచ్చి ఇందిరమ్మ రాజ్యంలో ఇల్లు కట్టిస్తాం అన్న రాష్ట్ర ముఖ్యమంత్రి అది మరిచిపోయి భూస్వాములకు మద్దతుగా నిలబడ్డ దుస్థితి దీన్ని బట్టి అర్థమవుతుందని ఆయన తెలిపారు. జగిత్యాల జిల్లాలో పేదలు గుడిసెలు వేసుకుంటే వాటిని తొలగించి నాయకత్వం వహిస్తున్న ప్రజా నాయకులపై అక్రమ కేసులు పెట్టి బేడీలు వేసి జైలుకు పంపడం సిగ్గుచేటని ప్రజాస్వామ్యం మా జన్మ అక్కని గొప్పలు పలికిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండు నెలలు పూర్తికాకముందే ప్రజా సంఘాల నాయకులను అణిచివేసేందుకు సిద్ధం కావడం ఇది ఎక్కడి ప్రజాస్వామ్యమని నాయకులకు క్షమాపణ చెప్పి విడుదల చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో అన్యాక్రాంతమవుతున్న భూముల్ని వెలికి తీసి పేదలకు ఇవ్వాల్సిన ప్రభుత్వం పేదల పక్షాన నిలబడకుండా పెద్దోళ్ళ కొమ్ము కాసే పరిస్థితి ఉందని ఈ పరిస్థితి ఈ విధంగానే ఉంటే గత ప్రభుత్వాలకు పట్టిన గతి మీకు పడుతుందని , హెచ్చరించారు గత టిఆర్ఎస్ ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ కట్టిస్తాం పేదలకు అని చెప్పి ఎక్కడ కూడా రాష్ట్రంలో ఇవ్వలేదని అనేక ప్రాంతాల్లో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లను అర్హులైన పేదలకు వెంటనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం అర్హులకు ఇవ్వాలని కోరారు. హైదరాబాదు చుట్టూ లక్షలాది ఎకరాలు రియల్ ఎస్టేట్ వ్యాపారులు కొనుగోలు చేసి ఎట్లాంటి నిర్మాణాలు చేపట్టకుండా పడవగా ఉంచడం అనేది జరిగింది అట్టి భూమిని భూమిలేని పేదలందరికీ కౌలుకు ఇప్పించి సాగులోకి తీసుకురావాలని ఇప్పటికే లక్షలాది ఎకరాలలో వ్యవసాయం చేయకపోవడం మూలంగా ఉప్పు, పప్పు ఇతర వస్తువుల దిగుమతి పడిపోయి నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోకుంటే రియల్ ఎస్టేట్ వ్యాపారుల చేతుల్లో ఉన్న భూములు అన్నిట్లో జెండాలు పాతి సేద్యంలోకి తెస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాలు రీత్యా కృష్ణా రిజర్వాయర్ మేనేజ్మెంట్ బోర్డు కేఆర్ఎంబికి ప్రాజెక్టులను అప్పగించకూడదని తెలుగు రాష్ట్రాలు విడిపోయిన ప్రజలు విడిపోకూడదని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోయినప్పుడు కేంద్రం అనేక హామీలు ఇచ్చిన ఈ ఒకటి నేటికీ నెరవేర్చపోగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెలుగు ప్రజల మధ్యన చిచ్చు పెడుతుందని వారు తెలిపారు. బిజెపి విధానాలకు వ్యతిరేకంగా 16న జరిగిన జాతీయ సమ్మె గ్రామీణ భారత్ బంద్ జయప్రదంగా జరిగిందని లక్షలాది మంది రైతులు వ్యవసాయ కార్మికులు అసంఘటిత రంగ కార్మికులు పాల్గొని నల్ల చట్టాలకు వ్యతిరేకంగా మద్దతు ధర అలాగే ఉపాధి హామీ చట్టం సక్రమంగా అమలు చేయాలని రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కార్మిక చట్టాల్ని కాలరాస్తున్న మోడీ ప్రభుత్వానికి ఈ పోరాటం ఒక హెచ్చరికగా జరిగిందని తెలియజేశారు. 2012లో అప్పటి ప్రభుత్వం తెచ్చిన కనీస వేతన జీవోను 10 సంవత్సరాల కేసీఆర్ పాలనలో కనీస వేతన జీవోను సవరించలేదని రెండు సంవత్సరాలకు ఒకసారి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలను నిర్ణయించి గ్రామాల్లో రెవెన్యూ సదస్సుల ద్వారా వేతనాలు పెంచాల్సిన అవసరం ఉన్న కేసీఆర్ నిర్లక్ష్యం మూలంగా రాష్ట్రంలో వ్యవసాయ కార్మికులు, శ్రమ దోపిడి గురై ఆర్థికంగా నష్టపోయి ఇబ్బందుల్ని ఎదుర్కొన్నారని రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే కనీస వేతన జీవోను సవరించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రోజు కూలి 800 రూపాయలు ఇచ్చే పద్ధతుల్లో చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా కోరారు ఈనెల 20న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు భూ సదస్సులో రైతులు వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా ఆయన కోరారు. భవిష్యత్తులో రాష్ట్ర వ్యాప్తంగా, భూ ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని నిరుపయోగంగా ఉన్న భూములన్నిటిని భూ పోరాటం ద్వారా పేదలకు పంపిణీ చేస్తామని తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్నవెంకులు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నారీ ఐలయ్య, నాయకులు దండంపల్లి సరోజ, కంబాలపల్లి ఆనంద్, ఉడుగుండ్ల రాములు తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



రామన్నపేట, మేజర్‌న్యూస్ : పట్టణంలోని శ్రీ లక్ష్మి ఫంక్షన్ హాలో కొమ్మాయి గుడం గ్రామానికి చెందిన బోయపల్లి మల్లేశం కూతురు వివాహానికి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పున్న జగన్మోహన్, గంగుల వేంకట్ రాజీరెడ్డి, బత్తుల కృష్ణయ్య గౌడ్, మారపల్లి మల్లారెడ్డి, వనం చంద్రశేఖర్, ఎండి అక్రమ్, గురజాల అంజిరెడ్డి, కూనురు కృష్ణ గౌడ్, బండ దామోదర్ రెడ్డి, గోలుసుల ప్రసాద్, ఎర్ర శేఖర్ గౌడ్, బోయపల్లి గణేష్, నర్సింహా, శ్రీనివాస్, రాములు పాల్గొన్నారు.

రామన్నపేట పట్టణంలోని శ్రీ లక్ష్మి ఫంక్షన్ హాలో కొమ్మాయి గుడం గ్రామానికి చెందిన బోయపల్లి మల్లేశం కూతురు వివాహానికి నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల కార్యదర్శి పోషబోయిన మల్లేశం,బోడ్డు అల్లయ్య, మీర్జా అస్లాం బేగ్, గురజాల రాంరెడ్డి,బుర్ర శ్రీశైలం, శ్రీనివాస్, నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.

### వివేకానంద డివైన్ మోడల్ స్కూల్‌లో

# ప్రీ ప్రైమరీ, ప్రైమరీ వార్షికోత్సవం






రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని వివేకానంద డివైన్ మోడల్ స్కూల్ పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులచే, చేయబడిన నృత్యాలు వీక్షకులను ఆకర్షించాయి. బాలబాలికల వేషధారణలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు తిరుగుడు మమతా మల్లికార్జున్ మాట్లాడుతూ పిల్లలకు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలలో కూడా నైపుణ్యాన్ని పెంపొందిచడమే మా పాఠశాల యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి డిటీఓ గంటా రవీందర్ మాట్లాడుతూ పిల్లలకు ఉత్తమ విద్యను పెంపొందించే విధంగా వివేకానంద స్కూల్ ప్రతిభను మెచ్చుకున్నారని. ఆటపాటలతో విద్య, మానసిక ఉల్లాసానికి యోగ, మెడిటేషన్, డ్రీల్, సాంస్కృతిక కార్యక్రమాలు, అవేర్నెస్ ప్రోగ్రామ్స్‌ని పిల్లలకు అందించడంలో వివేకానందాస్ డివైన్ మోడల్ స్కూల్ ముందు ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.


# నూతన వధువరూలను ఆశీర్వదించిన చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్



చౌటుప్పల్ మేజర్‌న్యూస్ ః చౌటుప్పల్ మున్సిపాలిటీ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు గుణమోని రాములు కుమారుడి వివాహంలో చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, సీపీఎం చౌటుప్పల్ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ గోపగాని లక్ష్మణ్ గౌడ్, చౌటుప్పల్ మున్సిపాలిటీ తొమ్మిదవ వార్డ్ కౌన్సిలర్ దండం హిమబిందు అరుణ్ కుమార్, పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

## దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని కెఎమ్ఆర్ ఫంక్షన్ హాల్లో పెల్లిపాకల గ్రామానికి చెందిన బోయిని కృష్ణయ్య, నాగమ్మ దంపతుల కూతురు వివాహ వేడుకల్లో శ్రీలత- సాయి కృష్ణ నూతన వధూవరులను దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, పిఎసిఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి, సిఏపల్లి మాజీ సర్పంచ్ గడ్డం శ్రీరాములు, బోయిని శేఖర్, రఘు, శవ్వ వెంకటయ్య, కొర్ర నాగరాజు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం

చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలం వెలిమినేడు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1992 - 93 ఎస్ఎస్‌సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించబడింది. ఉపాధ్యాయులు కుమారస్వామి, అమరేందర్ రెడ్డి, బ్రహ్మచారిలు పాల్గొన్నారు. ఉపాధ్యాయులకు పూర్వ విద్యార్థులు సన్మానం చేయడం జరిగింది. ఆనంతరం గురువులు మాట్లాడుతూ తమ సర్వీస్ కాలంలో విద్యార్థులకు ఇచ్చిన సూచనలు సలహాలు పొంది జీవితంలో ఉన్నత స్థితి లోకి వచ్చిన సందర్భంగా తమ జీవితం ధన్యం అయినట్లుగా సంతృప్తిని వ్యక్తం చేశారు. పూర్వ విద్యార్థులు తమ విద్యార్థి దశలో గడిపిన క్షణాలను తీపి జ్ఞాపకాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఇటీవల చనిపోయిన మిత్రుడు మేడి యాదయ్య కుటుంబానికి 50 వేల రూపాయలు ఆర్థిక సహాయ చెక్కును కుటుంబానికి అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కావలి శ్రీనివాస్, గోలి మల్లేష్, అంతటి శ్రీను, రాంబాబు, సాయి కుమార్, భాస్కర్, వెంకటేష్, ఎల్లయ్య, శేఖర్, కృష్ణారెడ్డి, రాజు, గోపాల్, సునీత, నిర్మల, సులోచన, కస్తూరి, జంగమ్మ, జ్యోతి, విజయ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## విద్యార్థి దశలో జరిగిన విషయాలు మరువలేనివి : పూర్వ విద్యార్థులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు మండల కేంద్రములోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003-2004 సంవత్సరంలో విద్యనభ్యసించిన విద్యార్థులు అందరూ కలిసి స్థానిక ఫంక్షన్ హాల్ ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ విద్యార్థి దశలో జరిగిన విషయాలను నెమరువేసుకొని ఆనందాన్ని వ్యక్తపర్చుకున్నారు. విద్య బోధన చేసిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు చెప్పిన తీరును అనుకరిస్తూ ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం విద్యా బోధన చేసిన అప్పటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు పూల బొకే అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించి మొమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్గొండ అంజి, పొలగోని భాస్కర్, శాంతి కుమార్, పందుల రాజేష్, నేరటి మల్లేష్, రాజు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

## జిల్లా నాయకులు పెండెం రామ్మూర్తి



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన రామడుగు భాస్కర్ చారి యొక్క మాతృమూర్తి లక్ష్మమ్మ అనారోగ్యంతో గత వారం రోజులు క్రితం మరణించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పెండెం రామ్మూర్తి ఆదివారం రామడుగు లక్ష్మమ్మ చిత్రపటానికి పూలమాల వేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 50 కిలోల బియ్యాన్ని ఆర్థిక సాయంగా అందించడం జరిగింది. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొండరాజు, మాచర్ల అనిల్, అక్కెనపల్లి రాములు అక్కెనపల్లి నరేష్, మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు అబ్దుల్ ఎస్.కె హుస్సేన్ షేక్ మస్తాన్ రంజిత్ దేవవరపు రమేష్ వెంకన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ శివాలయంలో

# నేడు సాక్షి గణపతి విగ్రహ ప్రతిష్టాపన

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ ః పురపాలక పరిధి నూతన శివాలయంలో నేడు సాక్షి గణపతి విగ్రహ ప్రతిష్టాపన ఘనంగా నిర్వహిస్తున్నామని గురుస్వామి కుక్కల నరసింహ తెలియజేశారు. ఆదివారం చౌటుప్పల్ పురపాలక సరిధిలో సాక్షి గణపతి విగ్రహాన్ని శివ స్వాములు ఘనంగా ఊరేగింపు కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వామి మాట్లాడుతూ చౌటుప్పల్ మండల కేంద్రదంలో నూతన శివాలయంలో సోమవారం సాక్షి గణపతి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం వేద పండితుల మంత్రోచ్ఛారణలతో ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. మంగళవారం ఆ మహాశివుని పడిపూజ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలియజేశారు. తదానంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ ఊరేగింపు కార్యక్రమంలో శివస్వాములు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

## కరస్పాండెంట్ అండ్ ప్రిన్సిపాల్ హనుమంతు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినప్పుడే కళాశాలకు మంచి పేరు వస్తుందని, అప్పుడే విద్యార్థులు ఉన్నత స్థానానికి ఎదుగుతారని భారతీయ జూనియర్ కళాశాల అండ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సూదినమోని. హనుమంతు అన్నారు. ఆన్యువల్ డే సందర్భంగా విద్యార్థులు సంస్కృత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అండ్ కరస్పాండెంట్ సూదినమోని హనుమంతు, వైస్ ప్రిన్సిపాల్ ఆంజనేయులు, డైరెక్టర్లు ధనలక్ష్మి, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, ఏలూరి ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# మేడారం జాతర సందర్భంగా, బస్సుల కొరతను అర్థం చేసుకోవాలి

## డిపో మేనేజర్ బి.శ్రీనివాస్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర మహా కుంభమేళమైన "మేడారం జాతర"ను పురస్కరించుకుని యాదగిరిగుట్ట డిపో నుండి 60 బస్సులు, 160 మంది ఉద్యోగులు జాతర స్పెషల్ డ్యూటీపై వెళుతున్న కారణంగా ప్రయాణికులు అర్థం చేసుకొని, సహకరించాలని యాదగిరిగుట్ట డిపో మేనేజర్ బి.శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. ఈనెల 18 నుండి 25 వరకు వారం రోజుల పాటు యాదగిరిగుట్ట డిపో పరిధిలో కేవలం 30 బస్సులు మాత్రమే నడుస్తాయని ఆయన తెలిపారు. బస్సుల, సిబ్బంది కొరత వల్ల కలిగే అసౌకర్యాన్ని ప్రయాణి కులు, విద్యార్థులు, పరిసర గ్రామాల ప్రజలు, యాదగిరిగుట్ట దైవదర్శనం కోసం వచ్చే భక్తులు అర్థం చేసుకొని, ఆర్టీసీకి సహకరించాలని ఆయన కోరారు.

# విప్ దిక్కరించిన బీఆర్ఎస్ కౌన్సిలర్ల పై వేటు

నేరుడుచర్ల మేజర్ న్యూస్ః బీఆర్ఎస్ పార్టీ విప్ దిక్కరించిన ఐదుగురు కౌన్సిలర్లను పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నామని నేరుడుచర్ల పట్టణ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి చిత్తలూరు సైదులు తెలిపారు. ఆదివారం నేరుడుచర్ల పట్టణ బీఆర్ఎస్ పార్టీ కార్యలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ కన్నతల్లి లాంటిదని, ప్రతి ఒక్కరు పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి ఉండాలన్నారు. మున్సిపల్ కౌన్సిలర్స్ 4వ వార్డు షేక్ భాష, 5వ వార్డు అలక సరిత, 9వ వార్డు బానోత్ లలిత, 14వ వార్డు వేమూరి నాగవేణి, 15వ వార్డు కుంకు సులోచన, బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన విప్ దిక్కరించినందున వారిని పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లు తెలిపారు. సమావేశంలో ఆరిబండి సురేష్ బాబు, దొండపాటి అప్పిరెడ్డి, శ్రీదర్‌బాబు, చందమల్ల జయబాబు, కొనతం లచ్చిరెడ్డి, మార్కండేయ, లింగయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

